చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

మచ్చబొల్లారంలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 20 : చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మచ్చబొల్లారంలో సురేశ్ సేవాస మితి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రమేశ్, ప్రశాంతిరెడ్డి, పవన్, సురేశ్ సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వారాహి ప్రత్యంగిరా ఆలయ బ్రహ్మోత్సవాలు

ప్రత్యేక పూజలో పాల్గొన్న కార్పొరేటర్ శ్రవణ్

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 20 : మల్కాజిగిరి సర్దార్ పటేల్‌నగర్‌లోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలత వారాహి ప్రత్యంగిరా సహిత షిరిడిసాయిబాబా మందిర వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ముగిశాయి. ఉదయం నుంచే అమ్మవారికి విశేష అన్నాభిషేకం, పూర్ణాహుతి వైభవంగా జరిగాయి. భక్తులు వివిధ ప్రాంతాలనుంచి అధిక సంఖ్యలోపాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఇందులో భాగంగా మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్‌రావు, రాములు, శ్రీకాంత్, శ్రీనివాస్, హనుమంతరావు, సతీష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే ఆలయాల అభివృద్ధి

పోచారంలో నూతనంగా నిర్మించిన రేణుకా ఎల్లమ్మ, పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాజీ మంత్రులు హరీశ్‌రావు,మల్లారెడ్డి

- పోచారంలో విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న మాజీ మంత్రి హరీశ్‌రావు,మల్లారెడ్డి
- ఘనంగా స్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు,కార్యకర్తలు,ప్రజలు

పోచారం,ఏప్రిల్20: బీఆర్ఎస్ హయాంలోనే రాష్ట్రంలోని ఆలయాలను అభివృద్ధి చేయడం జరిగిందని సిద్దిపేట ఎమ్మెల్యే ,మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. పోచారం మున్సిపాలిటీ పోచారం గ్రామంలో నూతనంగా నిర్మించిన రేణుకాఎల్లమ్మ, పోచమ్మ ఆలయంలో ఆదివారం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలోఆయన పాల్గొన్నారు.మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో కలిసి పోచారం చేరుకున్న హరీశ్‌రావుకు ఆలయ పూజారులు,గ్రామ ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు,కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో ఘనంగా స్వాగతం పలికి ఆలయంలోకి ఆహ్వానించారు. పోచారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బద్దం జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్మించిన ఆలయంలో రేణుకాఎల్లమ్మ, పోచమ్మ దేవతామూర్తుల భారీ విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో హరీష్‌రావు,మల్లారెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి హెల్త్‌సిటీ చైర్మన్ చామకూర భద్రారెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ చైర్మన్ బి.కొండల్‌రెడ్డి,మాజీ కౌన్సిలర్లు బద్దం మమతా జగన్‌మోహన్‌రెడ్డి, మెట్టు బాల్ రెడ్డి,పోచారం బీఆర్ఎస్ అధ్యక్షుడు మందాడి సురేందర్‌రెడ్డి,బోడుప్పల్ అధ్యక్షుడు మంద సంజీవ రెడ్డి, ఘట్‌కేసర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, పోచారం మాజీ వైస్ చైర్మన్ రెడ్యానాయక్, నాయకులు బద్దం జగన్‌మోహన్‌రెడ్డి, బి.సత్తిరెడ్డి, డి.భిక్షపతి గౌడ్,చిన్న నర్సింహులు గౌడ్,మాజీ సర్పంచ్‌లు కొంతం వెంకట్ రెడ్డి, ఓరుగంటి వెంకటేశ్ గౌడ్, సొసైటీ డైరెక్టర్ ధర్మారెడ్డి కార్యకర్తలు,గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఉప్పల్, ఏప్రిల్ 20: ఉప్పల్ డివిజన్ కురుమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ఉప్పల్‌లోని బీరప్ప ఆలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా మోటే నరసింహ ఉపాధ్యక్షులుగా కోండ్రు హనుమంతు, గొరిగే సత్తయ్య, ప్రధాన కార్యదర్శి కంచర్ల పరుశురాం, సంయుక్త కార్యదర్శిగా బండ లక్ష్మయ్య, సహాయ కార్యదర్శిగా కరికే నాగరాజు, కోశాధికారిగా కర్రె రాజు, సలహాదారుల గొరిగి రమేశ్, సభ్యులుగా గొరిగి మల్లేష్, జెన్నీ రఘు, చిందం వెంకటేశ్, బండారి మంజుల తదితరులు ఎన్నికయ్యారు. ఉప్పల్ జోన్ కురుమ సంఘం ఎన్నికల అధికారి డాక్టర్ కంకల ఎలేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఉప్పల్ డివిజన్ కురుమ సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు గొరిగే రమేశ్ కురుమ రాష్ట్ర కార్యదర్శి హైకోర్టు న్యాయవాది గొరిగే మల్లేశ్‌కురుమ, జోన్ అధ్యక్షులు రేవు కృష్ణయ్య కురుమ, ఉపాధ్యక్షులు గొరిగే పెద్ద మల్లేశ్‌కురుమ, వెలుగుట్ట చైర్మన్ జన్ని రఘు కురుమ, ఉప్పల్ కురుమ సంఘం అధ్యక్షులు చిందం వెంకటేశ్ కురుమ, సలహాదారులు గొరిగే ఐలయ్యకురుమ, చిందాల శ్రీశైలం కురుమ, బర్ల కృష్ణ కురుమ, కొల్లు లక్ష్మి కురుమ, బట్కిరి బీరప్ప కురుమ, కొల్లు ఐలయ్య కురుమ, కొల్లు బాలరాజు కురుమలు పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన కార్యవర్గం

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

శామీర్‌పేట,ఏప్రిల్ 20: మూడుచింతలపల్లి మండలం కొల్తూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో 2009-10 విద్యా సంవత్సరం పదోతరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం కొల్తూరు జడ్పీ పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువాతో సన్మానం, మెమోంటో అందజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు వసంత కుమారి, ఉపాధ్యాయులు తిరుమలేశ్, గోపాల్ చారి, మహావీర్ సింగ్, వెంకట నర్సయ్య, ఆనంద్‌జోషి, విజయ లక్ష్మి, రమాదేవి, హారతి, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

సీఎస్ఐ చర్చిలో ఈస్టర్ ఆరాధన

ఆరాధనలో పాల్గొన్న ఫాదరులు సూర్యప్రకాశ్, ఎంజే ప్రభాకర్

మేడ్చల్, ఏప్రిల్ 20: మేడ్చల్ పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీలో ఉన్న సీఎస్ఐ చర్చిలో ఆదివారం తెల్లవారుజామున ఈస్టర్ ఆరాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ఐ కరీంనగర్ డయాస్‌కుచెందిన ఫాదర్ సూర్యప్రకాశ్, మేడ్చల్ ఫాదర్ ఎంజే ప్రభాకర్ భక్తులకు క్రీస్తు సందేశం విన్పించి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో చర్చి పాలకవర్గ కార్యదర్శి స్వామిదాస్, కోశాధికారి బెన్నెట్ సురేందర్, సభ్యులు సుబ్రహ్మణ్యం రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కూతురు వివాహం



హైటెక్స్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కూతురు అలేఖ్య, శివదినేశ్‌రెడ్డిల వివాహానికి హాజరైన మాజీ మంత్రులు హరీశ్‌రావు, మల్లారెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనాచారి తదితరులు



అలేఖ్య, శివ దినేశ్‌రెడ్డిలను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్సీ కవిత



మల్లాపూర్: అలేఖ్య, శివ దినేశ్‌రెడ్డిల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు.



రామంతాపూర్ : అలేఖ్య దినేశ్‌రెడ్డిలను ఆశీర్వదిస్తున్న కార్పొరేటర్ గీతాప్రవీణ్ ముదిరాజ్



నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్

వైద్యసేవలు అభినందనీయం

జగద్గిరిగుట్ట : పేదలకు ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పలువురు నాయకులు అన్నారు. జగద్గిరిగుట్ట శిరిడి హిల్స్‌లో శంకర్ నాయక్ జ్ఞాపకార్థం ఆయన కుమార్తె డాక్టర్ దివ్యరేఖ ఆదివారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. వివిధ విభాగాల నిపుణులు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ యువజన నాయకుడు జైహింద్, మహేందర్, నర్సింగ్, శేషారెడ్డి, శోభా నాయక్, సౌమ్య, విటల్, అనిల్, ప్రభాకర్, మల్లేశ్, శివకుమార్ పాల్గొన్నారు.

వక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా ర్యాలీ

ర్యాలీలో పాల్గొన్న ముస్లింలు

కొండాపూర్ : వక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా ఆదివారం శేరిలింగంపల్లిలో ముస్లింలు ర్యాలీ నిర్వహించారు. మార్తాండ నగర్, న్యూ హఫీజ్‌పేట్ ప్రధాన రహదారిపై 5 వేల మంది ముస్లింలు ర్యాలీలో పాల్గొని కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా అవలంభించిన తీరును ఎండగడుతూ నినాదాలు చేశారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కుల, మతాల పేరిట రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య చిచ్చుపెడుతుందని, ముస్లింలకు అన్యాయం చేసేలా వక్ఫ్ బోర్డును మార్చేస్తుందన్నారు. వక్ఫ్ బోర్డు ఎక్కడ ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని, సోషల్ మీడియాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తూ, ప్రజల్లో లేనిపోని అపోహలను సృష్టిస్తుందన్నారు. చట్టం యథావిధిగా ఉంచేలా చర్యలు తీసుకునే వరకు ఆందోళనలు కొనసాగిస్తామన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

కళాకారులను అభినందిస్తున్న వినయ్‌కుమార్, సూర్యప్రకాష్

చిక్కడపల్లి, ఏప్రిల్ 20: గాంధీనగర్ లోని అశోక్ నగర్ కల్చరల్-వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'నెల నేలా కళా వెన్నెల' సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ఆపాత మధురాలు-సంగీత విభావరి, కూచిపూడి నృత్య ప్రదర్శన, కథక్ నృత్యం, ఆడేనే శివుడి తాండవం, పేరిణి నృత్యం లాంటి అనేక సంకృతిక కార్యక్రమాలను కళాకారులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాకారులను బీజేపీ నాయకుడు ఎ.వినయ్‌కుమార్ అభినందించారు. సర్టిఫికెట్లను అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు సూర్యప్రకాష్, ఉపాధ్యక్షుడు డా.అంజిబాబు, వై ఆర్.రెడ్డి, పద్మావతి, శివనాయుడు, నాగలక్ష్మి, సూర్యనారాయణ, ఎంవీవీ సూర్యనారాయణ, ఉమ, రామలక్ష్మి, హ్యాన్మంత్‌రావు పాల్గొన్నారు.

కుడి చెరువు బఫర్‌జోన్‌లో ప్రహరీ నిర్మాణం

డబిల్ పూర్ గ్రామ కుడి చెరువు బఫర్ జోన్‌లో అక్రమంగా ప్రహరీ నిర్మాణం

- పట్టించుకోని స్థానిక అధికారులు
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన స్థానికులు

మేడ్చల్, ఏప్రిల్ 20 : అంగబలం, అర్థబలం ఉంటే ఏమైనా చేయవచ్చు.నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి, నిర్మాణాలు చేపట్టవచ్చు. హైడ్రా లాంటి వ్యవస్థను కూడా కప్పేయవచ్చు. ఇందుకు మేడ్చల్ మండల పరిధిలోని డబల్‌పూర్‌లో జరుగుతున్న నిర్మాణాలే నిదర్శనంగా చెప్పవచ్చు. డబిల్‌పూర్ గ్రామ కుడి చెరువు 34 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. చెరువు సమీపంలో ఉన్న 66సర్వే నంబర్‌లో ఓ వ్యక్తికి ఆరు ఎకరాలు పట్టా స్థలం ఉంది. ఆ స్థలంలో నిర్మాణానికి యజమాని 2021లో నీటిపారుదల శాఖ అధికారులను అనుమతులు కోరుతూ అధికారులకు దరఖాస్తు చేసుకున్నాడు. ఆ అధికారులు ఇచ్చిన అనుమతులతో యజమాని ఫామ్‌హౌస్ నిర్మాణాన్ని చేపట్టాడు. భవన నిర్మాణ నిబంధన ప్రకారమే నిర్మించినప్పటికీ ప్రహరీని మాత్రం చెరువు బఫర్‌జోన్‌లో నిర్మిస్తున్నారు. బఫర్ జోన్ విషయాన్ని గుర్తించిన పలువురు గ్రామ కార్యదర్శితో పాటు నీటిపారుదల శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు ప్రకారం ప్రహరీ నిర్మాణం బఫర్‌జోన్‌లో ఉన్నట్టు అధికారులు నిర్ధారించారు. సదరు యజమానికి నిర్మాణాన్ని నిలిపివేయాలని నోటీసులు జారీ చేశారు. అయితే అధికారులు ఫిర్యాదులు రావడంతో నోటీసులు జారీ చేసి,చేతులు దులుపుకున్నారన్న ఆరోపణలు వెల్లు వెతుతున్నాయి. బఫర్ జోన్‌లో వర్షపు నీరు వెళ్లే కల్వర్టుకు అడ్డుగా ప్రహరీ నిర్మాణం చేస్తున్నారు. ఈ నిర్మాణం పూర్తయితే కుడి చెరువులోకి నీరు రాకుండా పోతుందని గ్రామస్తులు తెలిపారు. వెంటనే ప్రహరీ నిర్మాణాన్ని ఆపేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.అక్రమ నిర్మాణంపై చర్య తీసుకోకపోవడంతో గ్రామానికి చెం దిన శ్రీనివాస్ జిల్లా కలెక్టర్‌కు శనివారం ఫిర్యాదు చేశారు. గ్రామ కార్యదర్శి ప్రహరీని నిర్మిస్తున్న వ్యక్తితో కుమ్మక్కై ఇలాంటి చర్యలు తీసుకోవడం లేదని కలెక్టర్‌కి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, ఆయన కలెక్టర్‌ను కోరారు.

సేవే లక్ష్యంగా సన్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్ కృషి

ఘట్ కేసర్, ఏప్రిల్ 20: సేవే లక్ష్యంగా సన్ రైజ్‌చారిటబుల్ ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మోపర్తి శ్రీకాంత్ తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని సన్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ఆదివారం నగరంలోని యాప్రాల్ బాలాజీ నగర్‌లో నివాసం ఉంటున్న ఆటో డ్రైవర్ శ్రీనివాస్ గత కొంత కాలంగా నరాల సమస్యతో బాధపడుతూ పని చేసుకోలేకపోతున్నాడు. అతని భార్య అపర్ణ గొంతు క్యాన్సర్ తో బాధపడుతూ దవాఖానలో చికిత్స పొందుతున్నది. విషయం తెలుసుకున్న ట్రస్ట్ సభ్యులు అతనికి రూ. 20వేల విలువగల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు వై.సుందర్ రావు, బి.సోమయ్య, ఐలయ్య, బాబు, దేవానంద్, రమేశ్, కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఆటో డ్రైవర్‌కు ఆర్థిక సాయం అందిస్తున్న సన్ రైజ్‌చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కందుకూరు, ఏప్రిల్ 20 : సీఎం రిలీఫ్ ఫండ్‌ను అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని నేదునూరు గ్రామ మాజీ సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి అన్నారు. మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి సూచనల మేరకు ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి నేదునూరుకు చెందిన శోరిల్లకు రూ.60 వేలు, సంతోషకు రూ. 29,500వేలు, యశోదకు రూ. 19,500 వేలు, యాదిరెడ్డికి రూ. 10వేలు మంజూరు చేసింది. ఆయా చెక్కులను ఆదివారం గ్రామంలో మాజీ సర్పంచ్ బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంలాంటిదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పర్కిటి మనోహర్, నాయకులు యాదయ్య, సలావుద్దీన్, నల్లి శ్రీధర్, నయీమ్ భేగ్, లక్ష్మణ్, ఇబ్రహీం, నాగేశ్, మున్నా, ఆంజనేయులు గణేశ్, చంద్రమౌళి, రాజు, పరశురామ్, జగన్, సమీర్ పాల్గొన్నారు.

గిరిజనులు రాజకీయంగా ఎదగాలి

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న జిల్లా ఇన్‌చార్జి శంకర్

జవహర్‌నగర్, ఏప్రిల్ 20: గిరిజనులు చదువుతోపాటు రాజకీయంగా రాణించినప్పుడే ప్రగతి సాధిస్తారని, ఐక్యంగా పోరాటాలు చేసి తమ హక్కులను సాధించుకోవాలని తెలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా ఇన్‌చార్జి తోటపల్లి శంకర్ పిలుపునిచ్చారు. ఈనెల 25న నిర్వహించే తెలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గిరిజన సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శి స్వరూప, శ్యామలత ఆధ్వర్యంలో ఆదివారం జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని గిరిప్రసాద్‌నగర్‌లో గోడపత్రికను ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈనెల25న తలపెట్టిన మహాసభలకు గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరి, పద్మ మ్మ, లావణ్య, రేణుక, అమృతమ్మ, సత్తెమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

బీటెక్ విద్యార్థి అదృశ్యం

ఘట్‌కేసర్, ఏప్రిల్ 20: బీటెక్ విద్యార్థి అదృశ్యమైన ఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఘట్‌కేసర్ అడ్మిన్ ఎస్సై ప్రభాకర్ రెడ్డి కథనం ప్రకారం..ఘట్ కేసర్ పట్టణంలోని ఓ హాస్టల్‌లో ఉంటూ అవుషాపూర్‌లోని వీబీఐటీ కళాశాలలో బీటెక్ చదువుతున్న విద్యార్థితులసికుమార్ శనివారం సాయంత్రం నుంచి ఫోన్ స్విచాప్ చేసి అదృశ్యం అయ్యాడు. హాస్టల్ నిర్వాహకులు అతని తండ్రి పెరుమళ్ల కిషన్‌కు సమాచారం ఇవ్వడంతో బంధుమిత్రులు, స్థానికంగా వెతికినా ఫలితం లేకపోవడంతో ఘట్‌కేసర్ పోలీసులు ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

పాఠశాలలకు కంప్యూటర్, ప్రింటర్ విరాళం

శామీర్‌పేట, ఏప్రిల్ 20: నాణ్యమైన విద్యతో పాటు అన్న సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని దాత క్యాతం మధుకృష్ణ అన్నారు. లక్ష్మాపూర్ ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్‌ను ఆదివారం విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న శ్రీరామ నాట్యార్చన

ఆకట్టుకున్న చిన్నారుల శ్రీరామ నాట్యార్చన

రామంతాపూర్, ఏప్రిల్ 20: ఉప్పల్ మినీ శిల్పారామంలో సత్య కృష్ణ కూచిపూడి కళానిలయం సంయుక్త నిర్వహణ లో ఆదివారం జరిగిన శ్రీరామ నాట్య అర్చన అనే వినూ త్న కార్యక్రమం ఆహుతులను ఎంతో అలరించింది.కూచిపూడి సంప్రదాయ భాగవతులు తాడేపల్లి సాయికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రథమంగా శ్రీరామ సంగీత విభావరి బాల రామాయణం చిన్నపిల్లల నాట్యార్చన అలరించింది.రంగస్థలాని సిద్ధిపరచటం దేవతాహ్వానము శాంతి వచనాలు, గణపతి ప్రార్థన,శ్రీరాముడి జనన వృత్తాంతం నుంచి శ్రీ రామ కళ్యాణం వరకు అనేక ఘట్టాలతో ఈ కార్యక్రమం ఆద్యంతం ఆకట్టుకుంది.దాదాపు 40 మంది కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

దేవరయంజాల్ వాసికి సేవారత్న అవార్డు

శామీర్‌పేట, ఏప్రిల్ 20: తూంకుంట మున్సిపాలిటీ దేవరయాముజాల్ వాసికి సేవారత్న అవార్డు వచ్చింది. హ్యూమన్ రైట్స్ అండ్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నేషనల్ సెక్రటరీ నానిగళ్ళ ప్రవీణ్ కుమార్‌కు బెస్ట్ సింగర్, సేవా రత్నా అవార్డును అందుకున్నారు ఆదివారం రవీంద్ర భారతి ఆడిటోరియంలోజరిగిన కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్‌కి బెస్ట్ సింగర్ ,సేవరత్న అవార్డును మాజీ టూరిజం చైర్మన్ ఉప్పుల శ్రీనివాస్ గుప్తా, సంగారెడ్డి జిల్లా అదనపు మేజిస్ట్రేట్ గొట్టిముక్కుల పద్మజారాణి, రిటైర్డ్ డిస్ట్రిక్ట్ జడ్జి, సుప్రీంకోర్టు న్యాయవాది నేరెళ్ల మలయాద్రి అవార్డును అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

శామీర్ పేట, ఏప్రిల్ 20: రోడ్డు ప్రమాదం లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీస్‌ల కథనం ప్రకారం... గుర్తు తెలియని ఆదివారం శామీర్‌పేట కట్ట మైసమ్మ బ్రిడ్జి వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుంచి మెట్టుపల్లి వెళ్తున్న ఆర్టీసీ బస్సు నిర్లక్ష్యంగా అతివేగంగా నడుపుతూ ఢీ కొట్టాడు. ఈ ఘటనలో ఆ వ్యక్తి కాలుకు బలమైన గాయాలు అయ్యాయి. అతడిని చికిత్స నిమిత్తంఆర్‌వీఎం హాస్పిటల్ తీసుకెళ్లగా డ్యూటీ డాక్టర్లు పరీక్షించి అతను అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించినారు. ఈ విషయమై పోలీసులు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు ఐదడుగుల 5.5పోడవు, వయస్సు సుమారు 25 నుంచి 30 సంవత్సరాలు,బ్లూ కలర్ పాయింట్ తెల్ల రంగు చుక్కలు గల బ్లూ కలర్ షర్టు ధరించి ఉన్నట్టు పోలీస్‌లు తెలిపారు.